# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.06-10-2006 శుక్రవారము ఉదయం: 10.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 28-09-2006. విజయవాడ నగరపాలక సంస్థ.

ఎ జెం డా

1/281-ది.29-08-06 మంగళవారము ఉదయం గం.10.30ని॥లకు మరియు ది.30-08-06 బుధవారము ఉదయం గం.10.30ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/282-విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/283-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాపారములు కొనసాగించుచున్న వారి నుండి డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుములు వసూలు చేయబడుచున్నవి. ఈ దిగువ ఉదహరించిన వ్యాపార సంస్థలు నిర్వహించుచున్న వారి నుండి సదరు ట్రేడులకు ఎదురుగా చూపబడిన రేట్ల ప్రకారము ది.1-4-2006 నుండి లైసెన్సు రుసుములు వసూలు చేయుటకు కార్పొరేషన్ వారి అనుమతిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

| క్రమ సంఖ్య | వ్యాపార వివరము | డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుము |
|---|---|---|
| 1. | బోరులు, రిగ్గులు, డ్రిల్లింగ్ యూనిట్ | రూ.1,550 |
| 2. | రెగ్జిన్ క్లాత్ అమ్మకము | రూ. 660 |
| 3. | కుర్చీలు, టేబుల్స్, వంట సామానులు అద్దెకు యిచ్చుట | రూ. 850 |
| 4. | పండ్ల రసముల అమ్మకము | రూ.1,550 |
| 5. | ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పొడరు అమ్మకము హోల్‌సేల్ | రూ.1,080 |
| 6. | ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పొడరు అమ్మకము రిటైల్ | రూ. 840 |
| 7. | స్క్రీన్ ప్రింటింగ్ | రూ. 350 |
| 8. | రెడిమేడ్ గార్మెంట్స్ తయారు చేయుట | రూ. 840 |
| 9. | డ్రై ఫ్రూట్స్ అమ్మకము- చెర్రీలు, కిస్‌మిస్‌లు మరియు యితరములు | రూ. 840 |
| 10. | సెల్ ఫోన్‌ల అమ్మకము | రూ.1,550 |
| 11. | సెల్ ఫోన్‌ల సర్వీసు | రూ. 420 |
| 12. | డార్మెటరీ | రెంటల్ వాల్యూ :<br>రూ.1001 నుండి 2000 వరకు రూ.3240<br>రూ.2001 నుండి 3000 వరకు రూ.4310<br>రూ.3001 నుండి 4000 వరకు రూ.5470<br>రూ.4001 నుండి 5000 వరకు రూ.10,760<br>రూ.5001 నుండి 6000 వరకు రూ.12,920<br>రూ.6001 నుండి 8000 వరకు రూ.15,070<br>రూ.8001 నుండి 10,000 వరకు రూ.17,210<br>రూ.10,001 నుండి 12,000 వరకు రూ.22,930<br>రూ.12,001 పై నుండి రూ.43,020 |

| క్రమ సంఖ్య | వ్యాపార వివరము | డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుము |
|---|---|---|
| 13. | కర్రీ పాయింట్లు | రూ.2,250 |
| 14. | సూపరు మార్కెట్ | రూ.2,180 |
| 15. | బ్యూటీ పార్లర్లు | రూ.1,550 |

(ఆర్.సి.ఎఫ్.3-47091/2006).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.280, తేది: 30-08-06 నందు వాయిదా వేయడమైనది).

4/284- రైల్వే డిపార్టుమెంట్ వారు సత్యనారాయణపురం రైల్వే ట్రాకును తొలగించి, నగరపాలక సంస్థకు స్వాధీన పరచడమైనది. అందుపై నగరపాలక సంస్థ తొలగించిన రైల్వే ట్రాకు స్థానములో గ్రావెల్ మరియు రబ్బిష్‌తో కొంత భాగము తాత్కాలిక రోడ్డు విస్తరణము చేపట్టుట జరిగినది.

ఈ రోడ్డును 4 లైన్ల రోడ్లుగా అభివృద్ధి చేయుటకు ఆర్.అండ్ బి. వారిని కోరడమైనది. వారు ఇంత వరకు ముందుకు రాకపోవుటచే, ప్రస్తుతము ఈ రోడ్డులో కొంత భాగము రోడ్డును అనగా జి.యస్. రాజు రోడ్డు నుండి నర్రా వారి వీధి వరకు, నర్రా వారి వీధి నుండి భానూ నగర్ డొంక రోడ్డు వరకు మరియు భానూ నగర్ డొంక రోడ్డు నుండి మాచవరం బ్రిడ్జి వరకు మరియు మాచవరం బ్రిడ్జి నుండి ఏలూరు రోడ్డు వరకు డబ్ల్యూ.బి.యమ్. మరియు బి.టి.లతో 4 లైన్ల రోడ్డుగా అభివృద్ధిపరచుటకు ఈ క్రింది తెలిపిన పనులను చేపట్టుటకై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది:

| | | | |
|---|---|---|---|
| 1. | సత్యనారాయణపురం రైల్వే లైనును డబ్ల్యూ.బి.యం. మరియు బి.టి.లతో 4 లైన్ల రోడ్డుగా అభివృద్ధిపరచుటకు (జి.యస్.రాజు రోడ్డు నుండి నర్రా వారి వీధి వరకు) | రీచ్-1 | రూ.218.50 లక్షలు. |
| 2. | సత్యనారాయణపురం రైల్వే లైనును డబ్ల్యు.బి.యమ్. మరియు బి.టి.లతో 4 లైన్ల రోడ్డుగా అభివృద్ధిపరచుటకు (నర్రా వారి వీధి నుండి భానూ నగర్ డొంక రోడ్డు వరకు) | రీచ్-2 | రూ.201.70 లక్షలు |
| 3. | సత్యనారాయణపురం రైల్వే లైనును డబ్ల్యు.బి.యం. మరియు బి.టి.లతో 4 లైన్ల రోడ్లుగా అభివృద్ధిపరచుటకు (భానూనగర్ డొంక రోడ్డు నుండి మాచవరం బ్రిడ్జి వరకు మరియు మాచవరం బ్రిడ్జి నుండి ఏలూరు రోడ్ వరకు) | రీచ్-3 | రూ.285.90 లక్షలు |

(ఆర్.సి.ఇ11-22633/06).

5/285- జవహర్ ఆటోనగర్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తము అనగా రోడ్లు, డ్రైయిన్లు మరియు నీటి సరఫరా ఏర్పాటు చేయుటకు IALA (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) వారిచే అంచనాలు తయారు చేయబడి గ్రాంటుకూడా మంజూరు కాబడినది. అందుపై వారు నీటి ఛార్జీలు చెల్లింపు పద్ధతిపై నీటి సరఫరా బల్క్ సప్లయి కొరకు కార్పోరేషన్ వారిని కోరుట జరిగినది. నీటి సరఫరా నిమిత్తము IALA వారిచే తయారు చేయబడిన అంచనాలు పరిశీలించగా వివిధ పరిమాణములు గల ఆరు ELSRs (4,330 K.L., కెపాసిటీ), 3 సంప్‌ల నిర్మాణము మరియు పైపు లైన్లు ఏర్పాటు చేయుటకు రూ.597.43 లక్షలు అంచనాలు తయారు చేయుట జరిగినది. సదరు అంచనాలను పరిశీలించి వారు ప్రతిపాదించిన ELSR లు మరియు సంప్‌లు లేకుండా ఆటోనగర్‌ను మూడు జోన్లుగా విభజించి కేవలం పైపు లైన్లు ఏర్పాటుచేసి జె.డి.నగర్, పి.అండ్ టి. కాలనీ మరియు శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీలలో గల వి.యం.సి. ELSRs నుండి నేరుగా కమర్షియల్ మీటర్ రేట్ పద్ధతిపై మంచినీటి సరఫరా బల్క్‌గా చేయుటకు అంచనాలు రూ.355 లక్షలు తయారు చేయుట జరిగినది. అందుపై రూ.242 లక్షలు సేవింగ్స్ వచ్చినది. సదరు సేవింగ్స్ మొత్తముతో ఆటోనగర్ అప్రోచ్ రోడ్లు అయిన పంట కాలువ రోడ్డు మరియు మహానాడు రోడ్డులను అభివృద్ధి చేపట్టుటకు విజయవాడ నగరపాలక సంస్థ అంచనాలు తయారుచేసి కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ శాఖ వారితో సంప్రదింపులు జరుగుచున్నవి. కాన సదరు విషయము కౌన్సిల్ వారికి తెలియజేయు నిమిత్తము ఉంచుచూ, పై తెల్పిన రోడ్డులను IALA వారి సేవింగ్స్ మొత్తముతో అభివృద్ధి చేపట్టుటకు మరియు కమర్షియల్ మీటర్ రేటు పద్ధతిపై బల్క్ నీటి సరఫరా చేయుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.నెం.43686/06).

**6/286-** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు నిరుపయోగముగా వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటయే గాక కొంత మేర ఆక్రమణలు జరుగుటకు అవకాశము కూడా కలదనియూ,

అందుపై సదరు ఖాళీ స్థలములు అతి విలువైనవి అయి వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటచే సదరు స్థలములలో కొన్నింటిని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయ వనరులు ఇచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదనియూ,

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధిచేయు క్రమములో ప్రస్తుతము కార్పొరేషన్ వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వముచే ప్రోత్సహించబడుచున్న ప్రవేటు సంస్థల భాగస్వామ్యముతో PPP విధానములో (పబ్లిక్- ప్రైవేట్ పార్ట్నర్ షిప్) అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లు, రెసిడెన్సియల్ అపార్ట్‌మెంట్లు అప్ మార్కెట్స్ మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖ నగరములలో PPP విధానములో చేపట్టిన చర్యలను స్ఫూర్తిగా తీసుకొని ఇచ్చుట కూడా తగిన చర్యలు తీసుకొనబడుచున్నవనియూ,

అందుకుగాను బృంధావన కాలనీ ఆఫీసర్స్ క్వార్టర్స్ 'ఎ' బ్లాకు నందు గల **1532** చ॥ గజముల స్థలము ప్రస్తుతము నిరుపయోగముగా వుండి ఏ విధమైన ఆదాయము రాక నివాసయోగ్యముగా లేక పోవుట వలన సదరు క్వార్టర్స్ యందు రెసిడెన్షియల్ అపార్టుమెంటును నిర్మించి బిల్డ్ మరియు షేర్ PPP విధానములో క్వార్టర్స్ నిర్మించుటకు తదుపరి చర్యలకుగాను ఈ క్రింది అధికారులతో PPP కమిటీ ఏర్పాటు చేయుట జరిగినది.

**1)** కమీషనర్ .. కమిటీ ఛైర్మన్; **2)** చీఫ్ ఇంజనీర్ ..మెంబర్; **3)** ఎడిషనల్ కమీషనర్(ఆర్)..మెంబర్;
**4)** సిటీ ప్లానరు .. మెంబర్ **5)** ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ .. మెంబర్

అందుపై వివిధ ప్రభుత్వ సంస్థలకు మరియు వివిధ జిల్లాల అడ్మినిస్ట్రేషన్స్‌కు కన్సల్‌టెంటుగా వ్యవహరిస్తున్న APITCO (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్‌టెన్సీ ఆర్గనైజేషన్) హైదరాబాద్ వారికి కన్సల్‌టెన్సీ బాధ్యతలను అప్పగించుట జరిగినదనియూ, తదుపరి ది.**24-4-2006**న ఆసక్తి గల బిడ్డర్స్ నుండి EOI (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ను కోరుచూ పత్రికా ప్రకటన ఇచ్చుట జరిగియున్నది.

సదరు EOI పత్రికా ప్రకటనకు స్పందనగా అప్లికేషన్ ఒక్కింటికి రూ.**2,000/-**లు చొప్పున **20** మంది బిడ్డర్స్ బిడ్ అప్లికేషన్స్ కొనుగోలు చేసినారనియూ,

తదుపరి పూర్తి చేసిన అప్లికేషన్స్ ఆఫీసుకు సమర్పించుటకు నిర్ణీత గడువైన ది.**10-05-2006** లోపల **18** మంది బిడ్డర్స్ అప్లికేషన్స్ దాఖలు చేసినారనియూ,

అందుపై సదరు **18** మంది బిడ్ అప్లికేషన్‌లను ది.**10-05-2006**న పి.పి.పి కమిటీ సమక్షములో తెరచి, పరిశీలన జరిపి షార్ట్ లిస్టు తయారు చేయుటకై APITCO కన్సల్‌టెన్సీ, హైదరాబాద్ వారికి రిఫర్ చేయుట జరిగినదనియూ, అందుపై APITCO కన్సల్‌టెంట్స్ వివిధ అంశములను పరిశీలించి సమర్పించిన షార్ట్ లిస్టెడ్ బిడ్స్ వివరములను ది.**21-06-2006**న జరిగిన కమిటీ మీటింగ్ నందు వుంచి సదరు షార్ట్ లిస్టెడ్ ప్రక్రియలో సెలక్టైన **12** మంది బిడ్డర్స్‌ను ఒక్కొక్కరు రూ.**10,000/-**లు చెల్లించి RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) డాక్యుమెంట్స్ కొనుగోలుచేసి బిడ్స్ దాఖలు చేయవలసినదిగా కోరడమైనదనియూ,

అందుపై ఒక్కొక్క RFP డాక్యుమెంట్‌కు రూ.**10,000/-**లు చెల్లించి **8** మంది బిడ్డర్స్ పాల్గొని యున్నారు.

అందుపై ది.**24-5-2006**న సదరు **8** మంది బిడ్డర్స్‌తో ప్రీబిడ్ మీటింగ్ ఏర్పాటు చేయుట జరిగినది, తదుపరి ఒక్కొక్క బిడ్డర్ రూ.**25,000/-**లు అప్రైజల్ ఫీజుగా చెల్లించుచూ, తమ తమ కంపెనీల తరపున **1)** టెక్నికల్ ప్రపోజల్, **2)** బిజినెస్ ప్రపోజల్, **3)** ఫైనాన్సియల్ ప్రపోజల్స్ గల సీల్డ్ కవర్లు ఈ క్రింది **4**గురు దాఖలు చేసినారు :

**1)** యస్.వి.సి. కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్; **2)** అంబికా గ్రూప్, ఏలూరు
**3)** రామ్‌కో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, హైదరాబాద్; **4)** వినాయగర్ ప్రమోటర్స్, విశాఖపట్నం

అందుపై ది.**08-08-2006** న జరిగిన కమిటీ మీటింగ్ నందు సదరు బిడ్డర్స్ సమర్పించిన కవర్-**1**(టెక్నికల్ ప్రపోజల్)ను బిడ్డర్స్ సమక్షమున ఓపెన్‌చేసి, వారు సమర్పించిన ప్రజెంటేషన్స్‌ను పరిశీలించి ఏపిట్కో వారి సహకారముతో షార్ట్ లిస్టెడ్ చేయగా, శ్రీ అంబికా గ్రూపు వారు సదరు ఇవల్యూషన్ రిపోర్టు నందు తగు అనుభవము ఉన్నట్లు చూపనందున, వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది.

తదుపరి ది.26-8-06న జరిగిన కమిటీ మీటింగ్‌లో ఇవల్యూషన్ రిపోర్టులో పాసైన ముగ్గురు బిడ్డర్స్ యొక్క కవర్-2 (బిజినెస్ ప్రపోజల్స్)ను బిడ్డర్స్ సమక్షములో ఓపెన్ చేయుట జరిగినదనియూ,

తదుపరి ఆ బిజినెస్ ప్రపోజల్స్‌ను ఎపిటిక్కో సహకారముతో పరిశీలించి ఎవల్యూషన్ రిపోర్టు తయారు చేయగా, సదరు ఎవల్యూషన్ రిపోర్టులో మెస్సర్స్ ఎస్.వి.ఇ.సి. కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్ వారు బిల్డింగ్ రూల్స్ అనుసరించుటలో ఫెయిలైనందున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది. సదరు ఎవల్యూషన్ రిపోర్టులో పాసైన 1) మెస్సర్స్ రాంకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మరియు 2) వినాయ్‌గర్ ప్రమోటర్స్ వారిని ఫైనల్ బిడ్ మీటింగ్‌యైన కవర్-3 ఓపెనింగ్‌కు ఆహ్వానించుట జరిగినది.

అందుపై ది.07-09-06న జరిగిన ఫైనల్ బిడ్ కమిటీ మీటింగ్ నందు సదరు కవర్-3 (ఫైన్యాన్సియల్ ప్రపోజల్) పై ఇరువురి బిడ్డర్స్ సమక్షములో ఓపెన్ చేసి, సదరు ప్రపోజల్స్‌ను ఎపిటిక్కో వారితో కలసి పరిశీలించుట జరిగినది. దానిపై ఎపిటిక్కో వారు ఇచ్చిన ఇవల్యూషన్ రిపోర్టు ప్రకారము మెస్సర్స్ రాంకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారు 47% బిల్టప్ ఏరియా షేర్ మాత్రమే కార్పొరేషన్ వారికి ఇచ్చుటకు ఆఫర్‌చేసి, ఫైనాన్షియల్ ప్రపోజల్స్ సరిగా సమర్పించనందున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించటమైనది.

మరియు మెస్సర్స్ వినాయ్‌గర్ ప్రమోటర్, విశాఖపట్నం వారు రూ.3.00 కోట్లు ఖర్చుతో సదరు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ను 12 నెలల్లో పూర్తి చేసెదమనియూ మరియు 48.88% బిల్టప్ ఏరియా షేర్‌ను కార్పొరేషన్‌కు ఇచ్చుటకు అంగీకరించియున్నారు. అందువలన కార్పొరేషన్‌కు 17,597 చ॥ అడుగుల బిల్టప్ ఏరియా గల పూర్తి స్థాయి అత్యాధునిక 3 బెడ్ రూమ్ అపార్టుమెంట్లు .. 10 నెంబర్లు; మరియు 2 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్స్ .. 2 నెంబర్లు వచ్చును. వానిని నగరపాలక సంస్థ యొక్క ఆఫీసర్స్ క్వార్టర్స్‌గా ఉపయోగించు కొనవచ్చును. లేదా సదరు అపార్టుమెంట్లు అద్దెకిచ్చినచో నెలకు రూ.1,00,000/-ల చొప్పున అద్దె రాగలదు. సదరు ఏరియాలో వున్న డిమాండు ప్రకారము 3 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ (1600 చ॥ అ॥) ఒక్కింటికి 35 - 40 లక్షల రూపాయలు మరియు 2 బెడ్ రూమ్ అపార్టుమెంట్ (800 చ॥ అ॥) ఒక్కింటికి 25-30 లక్షలు రూపాయలు వరకు రేటు రాగలదు. వెరశి వీటి అమ్మకపు విలువ రూ.4 నుండి 4.50 కోట్ల రూపాయలుగా కలదు.

కావున సదరు మెస్సర్స్ వినాయ్‌గర్ ప్రమోటర్స్ బిల్డర్స్, విశాఖపట్నం వారు టెక్నికల్ బిజినెస్ ప్రపోజల్స్ ఇవల్యూషన్ రిపోర్టులలో పాసై ఫైనలుగా హైయస్ట్ ఫైనాన్షియల్ బిడ్డర్‌గా వచ్చినందున, బృంధావన్ కాలనీలో ప్రతిపాదిత రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ప్రాజెక్టును బిల్ట్ మరియు షేర్ పిపిపి పద్ధతిలో నిర్మాణము చేయుటకుగాను వారికి లెటర్ ఆఫ్ అవార్డు ఇచ్చుటకు ప్రభుత్వము వారిని కోరుటకు అంగీకరించు విషయములో తగు నిర్ణయము కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-44842/05-(1).

7/287- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు నిరుపయోగముగా వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటయే గాక కొంత మేర ఆక్రమణలు జరుగుటకు అవకాశము కూడా కలదనియూ,

అందుపై సదరు ఖాళీ స్థలములు అతి విలువైనవి అయి వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటచే సదరు స్థలములలో కొన్నింటిని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయ వనరులు ఇచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదనియూ,

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధిచేయు క్రమములో ప్రస్తుతము కార్పొరేషన్ వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వముచే ప్రోత్సహించబడుచున్న ప్రైవేటు సంస్థల భాగస్వామ్యముతో PPP విధానములో (పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్ షిప్) అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్సులు, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఆఫ్ మార్కెట్స్ మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖ నగరములలో PPP విధానములో చేపట్టిన చర్యలను స్ఫూర్తిగా తీసుకొని ఇచ్చుట కూడా తగిన చర్యలు తీసుకొనబడుచున్నవనియూ,

అందుకుగాను ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ నందు గల 3248.76 చ॥ గజముల స్థలము ప్రస్తుతము దాదాపు నిరుపయోగముగా వుండి ఏ విధమైన ఆదాయము రాక నివాసయోగ్యముగా లేక పోవుట వలన సదరు స్థలము యందు మెగా షాపింగ్ మాల్ మల్టీప్లెక్స్ థియేటర్స్, ఫుడ్ కోర్ట్స్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్‌లను 33 సం.ముల లీజు BOT పద్ధతిపై (బిల్ట్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) నిర్మించుట కొరకు

ఈ క్రింది అధికారులతో PPP కమిటీ ఏర్పాటు చేయుట జరిగినది.

1) కమీషనర్ .. కమిటీ ఛైర్మన్; 2) చీఫ్ ఇంజనీర్ .. మెంబర్; 3) ఎడిషనల్ కమీషనర్(ఆర్)..మెంబర్;
4) సిటీ ప్లానరు .. మెంబర్; 5) ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ .. మెంబర్

అందుపై వివిధ ప్రభుత్వ సంస్థలకు మరియు వివిధ జిల్లాల అడ్మినిస్ట్రేషన్స్‌కు కన్సల్‌టెంట్‌గా వ్యవహరిస్తున్న APITCO (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్‌టెన్సీ ఆర్గనైజేషన్) హైదరాబాద్ వారికి కన్సల్‌టెన్సీ బాధ్యతలను అప్పగించుట జరిగినదనియూ, తదుపరి ది.24-4-2006న ఆసక్తి గల బిడ్డర్స్ నుండి EOI (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ను కోరుచూ పత్రికా ప్రకటన ఇచ్చుట జరిగియున్నది.

సదరు EOI పత్రికా ప్రకటనకు స్పందనగా అప్లికేషన్ ఒక్కింటికి రూ.2,000/-లు చొప్పున 21 మంది బిడ్డర్స్ బిడ్ అప్లికేషన్స్ కొనుగోలు చేసినారనియూ,

తదుపరి పూర్తి చేసిన అప్లికేషన్స్ ఆఫీసుకు సమర్పించుటకు నిర్ణీత గడువైన ది.10-05-2006 లోపల 14 మంది బిడ్డర్స్ అప్లికేషన్స్ దాఖలు చేసినారనియూ,

అందుపై సదరు 14 మంది బిడ్ అప్లికేషన్‌లను ది.10-05-2006న పి.పి.పి కమిటీ సమక్షములో తెరచి, పరిశీలన జరిపి షార్ట్ లిస్టు తయారు చేయుటకై APITCO కన్‌సల్‌టెన్సీ, హైదరాబాద్ వారికి రిఫర్ చేయుట జరిగినదనియూ, అందుపై APITCO కన్సల్‌టెంట్స్ వివిధ అంశములను పరిశీలించిన సమర్పించిన షార్ట్ లిస్టెడ్ బిడ్స్ వివరములను ది.21-06-2006న జరిగిన కమిటీ మీటింగ్ నందు వుంచి సదరు షార్ట్ లిస్టెడ్ ప్రక్రియలో సెలక్టైన 10 మంది బిడ్డర్స్‌ను ఒక్కొక్కరు రూ.25,000/-లు చెల్లించి RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) డాక్యుమెంట్స్ కొనుగోలుచేసి బిడ్స్ దాఖలు చేయవలసినదిగా కోరడమైనది.

అందుపై ఒక్కొక్క RFP డాక్యుమెంట్‌కు రూ.25,000/-లు చెల్లించి 6గురు బిడ్డర్స్ కొనుగోలు చేయడమైనది.

అందుపై ది.24-5-2006న సదరు బిడ్డర్స్‌తో ప్రీబిడ్ మీటింగ్ ఏర్పాటు చేయుట జరిగినదనియూ తదుపరి ఒక్కొక్క బిడ్డర్ రూ.50,000/-లు ప్రాసెసింగ్ ఫీజుగా చెల్లించుచూ, తమ తమ కంపెనీల తరపున 1) టెక్నికల్ ప్రపోజల్, 2) బిజినెస్ ప్రపోజల్, 3) ఫైనాన్సియల్ ప్రపోజల్స్ గల సీల్డ్ కవర్లు ఈ క్రింది వారు దాఖలు చేసినారు :

1) ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్, హైదరాబాద్,
2) విసు ఇంటర్నేషనల్, హైదరాబాద్.

అందుపై ది.07-08-2006 న జరిగిన కమిటీ మీటింగ్ నందు సదరు బిడ్డర్స్ సమర్పించిన కవర్-1(టెక్నికల్ ప్రపోజల్)ను బిడ్డర్స్ సమక్షమున ఓపెన్‌చేసి, వారు సమర్పించిన ప్రజెంటేషన్స్‌ను పరిశీలించి ఎపిట్కో వారి సహకారముతో షార్ట్ లిస్టెడ్ చేయగా, శ్రీ విసు ఇంటర్నేషనల్, హైదరాబాద్ వారు సదరు ఇవల్యూషన్ రిపోర్టు నందు అవసరమైన టర్నోవరు మరియు నెట్‌వర్క్ లేని కారణమున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది.

మెస్సర్స్ ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్, హైదరాబాద్ వారు సదరు ఇవల్యూషన్ రిపోర్టులో పాసై నందున వారిని ది.26-8-2006న జరుగబోవు ఫైనల్ బిడ్ మీటింగ్‌కు కవర్-2, కవర్-3 ఓపెన్ చేయుట కొరకై ఆహ్వానించుట జరిగినది.

తదుపరి ది.26-8-2006న జరిగిన కమిటీ ఫైనల్ బిడ్ మీటింగ్‌లలో సదరు బిడ్డర్ సమక్షములో (మెస్సర్స్ ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్, హైదరాబాద్) కవర్-2 బిజినెస్ ప్రప్రోజల్ మరియు కవర్-3 ఫైనాన్సియల్ ప్రపోజల్‌లను ఓపెన్‌చేసి వాటిని పరిశీలించి చివరగా ఎవల్యూషన్ రిపోర్టు కొరకు ఎపిట్కో కన్సల్‌టెంట్ వారికి పంపుట జరిగినది.

అందుపై సదరు ఎపిట్కో కన్సల్‌టెంట్ వారు ఈ క్రింది విధముగా ఇవల్యూషన్ రిపోర్టు ఇచ్చియున్నారు : ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్ సంస్థ టెక్నికల్ బిజినెస్ ప్రపోజల్స్‌ను దాటి అత్యధిక ఫైనాన్షియల్ బిడ్‌గా వచ్చినది.

ఆఫీసు ఆర్.ఎఫ్.పిలో ప్రతిపాదించిన ముఖ్యమైన స్పెసిఫికేషన్స్ సదుపాయములను ఇండో ఆఫ్రికన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు తమ ప్రతిపాదనలో ఇంచుమించుగా అంగీకరించియున్నారు.

3248 చ॥ గ॥ల స్థలములో 70,000 చ॥ అడుగుల బిల్ట్ అప్ ఏరియాలో సెల్లార్, సబ్-సెల్లార్ టూ-వే పార్కింగ్‌తో 18 నెలల్లో ప్రతిపాదిత ప్రాజెక్టును రూ.10.50 కోట్లు ఖర్చుతో (నిర్ణీత సొమ్ము కంటే రూ.50 లక్షలు అదనపు ఖర్చుతో) పూర్తి చేసెదమని తెలియజేసినారు.

| | | |
|---|---|---|
| సైటు బేసిక్ మార్కెట్ వాల్యూ | .. | రూ.6,750 చ॥ గ॥ ఒక్కింటికి |
| మొత్తము సైట్ ఏరియా | .. | రూ.3248.76 చ॥ గ॥ |
| మొత్తము బేసిక్ మార్కెట్ వాల్యూ | .. | రూ.2,19,29,130/-లు |

సదరు సంస్థ యొక్క వార్షిక టర్నోవర్ రూ.466.24 కోట్లు, సదరు బిడ్డర్ తన ప్రపోజల్ నందు ఈ క్రింది ఆర్థిక వనరులు కార్పొరేషన్‌కు చెల్లించుటకు అంగీకరించియున్నారు.

| | | |
|---|---|---|
| 1) ప్రాజెక్టు డెవలప్‌మెంట్ ఛార్జీగా (1% ఆఫ్ ప్రాజెక్ట్ కాస్ట్) | .. | రూ. 10,50,000/- |
| 2) లీజు ఎమౌంట్ (5% బేసిక్ మార్కెట్ వ్యాల్యూ) రూ.10,96,456/- తదుపరి ప్రతి సం.ము 5% పెంపుదలతో 33 సం.ములకు వచ్చు మొత్తము | .. | రూ.8,77,86,402/- |
| 3) 4వ సం.ము నుండి రూ.11 లక్షలతో మొదలై సం.మునకు 5% పెంపుదలతో 30 సం.ములకు .. వచ్చు ఎడిషనల్ డెవలప్‌మెంట్ ప్రీమియమ్ (ఎ.డి.పి.) లేదా వారి సాలుసరి ఆదాయములో 3% రూ. ఏది ఎక్కువ అయినచో అది. | .. | రూ.7,87,15,000/- |
| | | రూ.16,75,51,402/- |
| | | అనగా షుమారు 17 కోట్ల రూపాయలు |

కావున, సదరు షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్ ప్రాజెక్ట్ నిర్మించుటచే వచ్చు ఆదాయ వనరులను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌ను మరియు టూరిజంపరంగా కార్పొరేషన్‌కు వచ్చు లాభములను కూడా దృష్టిలో పెట్టుకొని పై ప్రాజెక్టును బి.ఓ.టి (బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) విధానములో 33 సం.ములకు లీజుకు ఇచ్చుచూ, 33 సం.ముల తరువాత సదరు మొత్తము భూమిని అందులోని సంస్థ కట్టడాలతోసహా కార్పొరేషన్ వారు తిరిగి స్వాధీనము చేసుకొను షరతులపై అనుమతిస్తూ, ఆమోదము కొరకు ప్రభుత్వము వారిని కోరు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-44842/05-2).

**8/288-** విజయవాడ పట్టణ మున్సిపల్ లిమిట్స్‌ను పెంచుటలో (ఎక్స్‌టెన్షన్) భాగంగా పూర్వపు కౌన్సిలు వారి తీర్మానము నెం. 866, తేది. 9-8-78, మరియూ ప్రభుత్వము వారి జి. ఓ.యం.స్ నెం.125, ఎం.ఎ., తేది. 10-2-81 మరియు ప్రభుత్వం వారి మెమో నెం. 2489/MA, తేది. 19-2-81, మరియు జిల్లా కలెక్టరు గారి ఉత్తర్వులు Rc.No. 9083/79, తేది. 27-9-79 ప్రకారముగా 1) భవానీపురం, 2) పటమట, 3) గుణదల గ్రామములను తేది. 10-2-81 నుండి మున్సిపల్ పరిధిలోకి తీసుకొనుట జరిగినదనియు,

తదుపరి CR.No. 2190, తేది. 27-3-81 ప్రకారం పాయకాపురం పార్ట్ మరియూ కుందావారి కండ్రిక గ్రామాలను కూడా మున్సిపల్ లిమిట్స్‌లో కలపవలసినదిగా ప్రభుత్వము వారికి కోరగా ప్రభుత్వము వారు సదరు ప్రతిపాదనను అంగీకరిస్తూ ఇచ్చిన G.O.Ms.No.347, తేది. 19-7-85 ఉత్తర్వుల ప్రకారము మరియు అందుకు అంగీకరిస్తూ కౌన్సిలు వారు చేసిన తీర్మానము నెం. 184, తేది. 29-8-85 ప్రకారముగా కుందావారి కండ్రిక పార్టు మరియు పాయకాపురం పార్టులను విజయవాడ మున్సిపల్ పరిధిలో చేర్చుకొనుట జరిగినదనియూ,

అందుపై పాయకాపురం, మరియూ కుందావారి కండ్రికలలో మిగిలిన భాగములను కూడా విలీనము చేసుకొనుటకు ఎటువంటి అభ్యంతరము లేదని తీర్మానించిన కౌన్సిలు వారి తీర్మానము నెం. 316, తేది. 7-1-66 ననుసరించి దాన్పై ప్రభుత్వము వారు తమ అంగీకారము తెలియచేస్తూ ఇచ్చిన G.O.Ms.No.265 MA, తేది. 19-5-89 ఉత్తర్వుల ప్రకారముగా సదరు పాయకాపురం, కుందా వారి కండ్రికలలో మిగిలిన పార్టులను కూడా మున్సిపల్ లిమిట్స్‌లో చేర్చుట జరిగినదనియూ,

నగరములో జనాభా నానాటికి పెరుగుతన్నందున కొన్ని రోడ్డులు చాలా ఇరుకుగా (కన్‌జెస్టెడ్) వుండటం వలన ట్రాఫిక్ మరియూ ఇతర విషయములలో చాలా ఆటంకములు ఎదురౌచున్నందున మరియు నదీతీరముల వెంబడి కాల్వగట్ల పై గ్రీనరీ అభివృద్ధి పరచుటకు అచ్చట నివాసము ఏర్పరచుకొన్న వారిని తొలగించి వేరొకచోట పునరావాసము కల్పించవలసియున్నందున, మున్సిపల్ పరిది విస్తరించవలసిన అవసరము ఎంతైనా కలదు. గత 17 సంవత్సరముల కాలములో మున్సిపల్ పరిదిని పెంచకపోవటము వలన, నగరమునకు ఆనుకొనియున్న గ్రామములు ప్రణాళికకు విరుద్దంగా అభివృద్ధి చెందుచున్నవి. అభివృద్ధి సక్రమముగా జరుగుటకు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు అమలు చేయు పదకములు మౌలికముగా (comprehensively) అభివృద్ధిపరచుటకు, సరిహద్దు గ్రామముల విలీనము చేయవలసియున్నది. తద్వారా నగరమును మెగా సిటీగా మార్పు చేయుటకు అవకాశము కల్గి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల నుండి మెగా సిటీ గ్రాంట్లు మరియు ఇతర సహాయము పొందుటకు అవకాశము ఉండుటచే నగర పరిసర ప్రాంతములను సమగ్రముగా పరిశీలించి, నగరమునకు ఆనుకొనియున్న పెనమలూరు మండలములోని నాల్గు గ్రామములు అనగా కానూరు, యనమలకుదురు, తాడిగడప, పోరంకి మరియు విజయవాడ రూరల్ మండలమునకు చెందిన గ్రామములు అనగా నిడమానూరు, దొనెటికూర్, ఎనికేపాడు, ప్రసాదంపాడు, పాతపాడు, పిర్యాది నైనావరం, అంబాపురం, జక్కంపూడి, గొల్లపూడి మరియు నున్నలో కొంత భాగము, మొత్తము కలిపి సుమారు 98-03 చ.కి.మీ.విస్తీర్ణము విలీనము చేయుటకు సమర్పించిన ప్రతిపాదనలు చదవడమైనది.

కావున నగరము పరిసర గ్రామములను, ఏరియాలను మున్సిపల్ (లిమిట్స్) పరిధిలోకి తీసుకొని వచ్చుటకు తగు ఉత్తర్వులు కొరకు ప్రభుత్వము వారికి కోరవలసియున్నందున, సదరు విషయములో తగు నిర్ణయము కోరుచూ కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవవడమైనది.
(Rc.G2-13856/81)

9/289- కేంద్ర ప్రభుత్వం వారి జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) పథకము ద్వారా ఆర్థిక సహకారము పొందుటకు గాను విజయవాడ సిటి డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) ను తయారు చేయడమైనది. అందుపై కేంద్ర ప్రభుత్వం వారు 2005-2006 సంవత్సరమునకు నగరపాలక సంస్థకు రూ.92.04 కోట్లు విలువచేసే పథకములను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పనులను చేపట్టుటకు మంజూరు చేసినారు.

కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేయవలసిన గ్రాంటు రూ.51.541 కోట్లు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఋణ సహాయం రూ.12.885 కోట్లు విడుదల చేయుటకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల వారిని కోరుటకు చేసిన ప్రతిపాదనను తీర్మానం నెం.278, తేది.30-8-2006లో ఆమోదించుట జరిగినది.

JNNURM పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేసిన గ్రాంటు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు విడుదల చేయవలసిన ఋణమును పొందుటకు APUFIDC వారితో అగ్రిమెంటు చేయవలసియున్నది. కావున ఈ అగ్రిమెంటు చేయుటకు కమీషనరు గారికి అనుమతి, సిండికేట్ బ్యాంకు మరియు APUFIDC వారితో ఎస్క్రో (ESCROW) ఎగ్రిమెంటు చేయుటకు మరియు మంజూరు అయిన సొమ్ము కంటే అధికముగా అవసరమైనచో ఆ ఖర్చును కార్పొరేషన్ నిధుల నుండి ఖర్చు చేయుటకు అనుమతి కొరకు వ్రాసిన ప్రతిపాదనను కౌన్సిలు వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.
( Rc.File No.10196/06 ).

10/290- విజయవాడ నగరపాలక సంస్థ, నగరములోని చెత్తను సేకరించుటకు, రవాణా చేయుటకును మొదలగు పారిశుధ్య కార్యక్రమములు కార్పోరేషన్ వారి శానిటేషన్ వాహనములు మరియు వారి సిబ్బందిచే నిర్వహించుట జరుగుచున్నది.

శానిటేషన్ విభాగములో ప్రస్తుతము ఉన్న వనరులు సరిపోవనందున మరియు సరియైన వాహన వినియోగం లేని కారణముగా, సామర్ధ్యం పెంచుట కొరకు, ఈ క్రింది విషయములలో సత్ఫలితాలు పొందుటకు అవుట్-సోర్స్ చేయుటకు సంకల్పించడమైనది.

1) ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో పూర్తి సామర్థ్యం గల సేవలందించుటకు
2) 100% వాహనం సామర్థ్యంను ఉపయోగించుకొనుటకు
3) వాహనముల ఇంధన సామర్థ్యం పెంచుటకు
4) నగర పౌరులకు సక్రమముగా పూర్తి సామర్థ్యముతో సేవలు అందించుటకు
5) వాహన నిర్వహణ మరియు మరమ్మత్తులకు అగు ఖర్చును తగ్గించి విజయవాడ నగరపాలక సంస్థకు డబ్బును ఆదా చేయుటకు.

ఈ పథకము విశాఖపట్నం నగరపాలక సంస్థలో చేపట్టి గత కొన్ని సంవత్సరములుగా విజయవంతముగా కొనసాగించుచున్నందున (సత్ఫలితాల బాటలో) మరియు పైన తెలుపబడిన ఫలితములు సాధించినందున, పై ప్రతిపాదన విషయముపై నగరపాలక సంస్థలోని కొందరు అధికారులు, అనుభవము గల సీనియర్ ఫ్లోర్ లీడర్స్, సీనియర్ కౌన్సిలర్లు మరియు స్థాయి సంఘ సభ్యులచే ఒక టీమును ఏర్పాటు చేసి, సదరు టీము విశాఖపట్నం నగరపాలక సంస్థలో అమలుపరుస్తున్న ఈ పథకమును క్షుణ్ణముగా పరిశీలించి వచ్చిన పిదప, పై పథకమును విజయవాడ నగరపాలక సంస్థలో కూడా అమలుపరుచుటకు అమోదించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది. అందుపై కౌన్సిల్ వారు తీర్మానం నెం. 950 తేది.3.3.2006 ననుసరించి ది.21.05.2006 న గౌరవ మేయర్ గారి అధ్యక్షతన డిప్యూటి మేయర్ మరియు అన్ని పార్టీల ఫ్లోరు లీడర్లు తో ఆడహాక్ కమీటీ విశాఖపట్నం నగరపాలక సంస్థ లో అమలవుతున్న అవుట్ సోర్సింగ్ ను పరిశీలించడమైనది.

ఈ విషయమై గత ఆరు మాసములుగా కౌన్సిల్ ఏ విధమైన నిర్ణయము తీసుకొనబడలేదు. కావున టెండరు పిలిచి **11** నెలలు పూర్తగుటచేత మరియు వాహనములు పాతవి అగుట మూలముగానూ, మెయింటనెన్స్ ఖర్చులు అధికముగా అగుచున్నవి. ఈ సందర్భముగా తక్కువ రేట్లు ఆఫరు చేసిన బిడ్డరు శ్రీ జె. నీలకంఠేశ్వర రావు, తమ లేఖ ది.**19-9-06** ద్వారా **15** నెంబర్లు డంపర్ ప్లేసర్లు అయిననూ ఆపరేషన్ మరియు మెయిన్‌టనెన్స్ (ఓ అండ్ యం.) నిమిత్తం **3** సం.ముల కాలమునకు టెండరు రేట్లు నిబంధనలకు అనుగుణంగా చేయుటకు తమ సంసిద్ధతను తెలియజేస్తూ, వర్క్ ఆర్డరు ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

కావున **15** నెంబర్ల డంపర్ ప్లేసర్లను ఆపరేషన్ మరియు మెయిన్‌టనెన్స్ (ఓ అండ్ యం.) నిమిత్తం **3** సం.ములకుగాను, మొదటి సం.ము రూ.**1,27,36,375/-**లకు రెండవ సం.మునకు రూ.**1,36,43,974/-** మరియు **3**వ సం.మునకు రూ.**1,43,35,923/-**ల రేట్ల చొప్పున శ్రీ జె. నీలకంఠేశ్వర రావు సమర్పించిన బిడ్డును ఆమోదించుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.ఇ.ఇ.**-4/10164/05**).

**11/291**- నగరపాలక సంస్థ చేపట్టిన రోడ్లను వెడల్పు చేయుటలో భాగంగా, మహాత్మా గాంధీ రోడ్డు, కారల్‌మార్క్స్ రోడ్ (ఫేజ్-III) మరియూ దుర్గాపురం రోడ్‌లలో గల ఎలక్ట్రికల్ పోల్స్‌ను, లైన్లను, షిఫ్టుచేయు పనిని చేపట్ట వలసినదిగాను, అందులకు ప్రతిగా ఈ క్రింది తెలియపరచిన నగరపాలక సంస్థ స్థలములను, నీటి పారుదల శాఖ స్థలములను **33/11** కె.వి.సబ్-స్టేషన్‌లను నిర్మించుకొనుటకు నగరపాలక సంస్థ ఇచ్చుటకు నిరభ్యంతరము తెలియచేయుటకు సిద్దముగా ఉన్నదని, అందులకుగాను అంగీకారము తెలియచేయవలసినదిగా ఈ కార్యాలయము లేఖ ఇ**3-12/2006**, తేది: **7-6-2006** నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారిని కోరుట జరిగినది.

**1**) స్క్రూ బ్రిడ్జి వద్ద గల ఇరిగేషన్ వారి స్థలము (**1200** Sq.Yds.)
**2**) గోరా పార్కు వద్ద గల ఇరిగేషన్ వారి స్థలము (**818** Sq.Yds.)
**3**) కబేళా వెనుక వైపు గల స్థలము (**7176** Sq.Yds.)
**4**) హెడ్ వాటర్ వద్ద గల స్థలము (**658.99** Sq.Yds.)

అందుపై సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎ.పి.యస్.పి.డి.సి.యల్. వారు సదరు పై ప్రతిపాదనకు తమ అంగీకారమును వారి లేఖ నెం.Superintending Engineer / O / VJA / Tech./ F.DPC/D.No.2486/06, Dt.3-7-06 ద్వారా తెలియచేసియున్నారనియూ –

అందుపై **1, 2** స్థలములు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారివి అగుట వలన వారి నుండి పర్మిషన్ పొందవలసియున్నదనియూ, అదే సమయములో సదరు స్థలములను ఎలక్ట్రిసిటీ వారికి అప్పగించుటకు నగరపాలక సంస్థ ఎట్టి అభ్యంతరము లేదనియూ,

మరియు **3, 4** స్థలములు నగరపాలక సంస్థ వారికి చెందినవి అయినందున, సదరు స్థలములను ఎలక్ట్రిసిటీ వారికి అప్పగించుటకు ఏ విధమైన అభ్యంతరము లేదయూ,

కావున, పై సదరు **4** స్థలములను మహాత్మాగాంధీ రోడ్ ఏలూరు రోడ్ (ఫేజ్–III) మరియు దుర్గాపురం రోడ్‌లలో ఎలక్ట్రికల్ పోల్స్, లైను షిఫ్టింగ్ చేయుటకు ప్రతిగా ఎ.పి.ఎస్. పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారికి **33/11** కె.వి. సబ్–స్టేషన్‌లు నిర్మించుకొనుటకు ప్రతిపాదన ఆమోదము కొరకు మరియు అత్యవసర దృష్ట్యా ప్రభుత్వము వారు ర్యాటిఫై చేయగోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.జి2-40762/2006).**

**12/292**–ఆంగ్లో ఇండియన్ వర్గము నుండి యం.యల్.ఏ., గా నామినేట్ చేయబడిన శ్రీమతి క్రిస్టీన్ లాజరస్, హైదరాబాద్ వారు బాప్టిస్టుపాలెంలో ఉన్న కమ్యూనిటీ హాలుపై మొదటి అంతస్తు నిర్మాణమునకు కలెక్టర్ గార్కి **5** లక్షల రూపాయలు తమ కేటాయింపుల నుండి మంజూరు చేయుటకు కోరినారనియూ, అట్లు నిర్మాణము చేయబోవు మొదటి అంతస్తులో ఆంగ్లో ఇండియన్‌ల కొరకు కంప్యూటర్ సెంటర్, మ్యూజిక్ ఎకాడమి, ట్యూషన్ మరియు కళకు సంబంధించిన క్లాసులు నిర్వహించెదరనియు వారి లేఖ ద్వారా తెలియ చేయుచూ పైన నిర్మించబోవు అంతస్తును పూర్తిచేసి వారికి ఎలాట్ చేయవలసినదిగా కోరియున్నారు. కాన ఇందు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరిన ఆఫీసు సూచన చదవడమైనది. **(ఆర్.సి.యు3-40727/2004).**

**13/293**– విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల **49**వ డివిజన్‌లోని పాత రాజరాజేశ్వరి పేటలో నగరపాలక సంస్థ **1992**వ సం.ములో **143** మందికి **35** గజాలు చొప్పున కేటాయించిన యిండ్ల ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు తీసికోవలసినదిగా **49**వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ డి.శంకర్ గారు ది.**25-2-2006**న గల తన ప్రతిపాదనలో కోరియున్నారు. ఈ విషయమై సి.ఆర్. నెం.**936**, ది.**3-3-06** నందు ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. ఈ విషయమై టి.పి.యస్. గారు తమ రిమార్కులలో సదరు పాత రాజ రాజేశ్వరి పేట అర్బన్ ల్యాండ్ సీలింగ్ వారి ఆధ్వర్యములో మిగులు భూమిగా వున్నందున గవర్నమెంటు పర్మిషన్ పొందిన పిమ్మట, కేటాయించిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయుటకు తదుపరి చర్యలు తీసికొనబడునని తెలియ పరచిన ఆఫీసు సూచనలో కౌన్సిల్ తీర్మానము నెం.**73**, ది.**5-7-06** నందు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. ఈ విషయమై అర్బన్ ల్యాండ్ సీలింగ్ అధారిటీ, విజయవాడ వారిని కోరగా ఆర్.ఎస్. నెం.**89/2** విధ్యాధరపురం ప్రాంతపు మిగులు భూమిని చూపు స్కెచ్‌ను యీ ఆఫీసునకు పంపుచూ సదరు మిగులు భూమిని కార్పొరేషన్ వారికి స్వాధీనము చేయబడినదని తెలియపరిచినారు. కావున యీ విషయములో నిబంధనలకు లోబడి సదరు ప్రతిపాదిత ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయు విషయములో తదుపరి చర్యలు తీసికొనబడునని తెలియపరచుచున్న ఆఫీసు సూచనను కార్పొరేషన్ వారి ముందుంచడమైనది. **(ఆర్.సి.జి1-27160/86).**

**14/294**–విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల పాయకాపురంలోని రాజీవ్ నగర్‌లో లోగడ జరిగిన సర్వే ప్రకారము కొన్ని ఇండ్ల స్థలముల యందు ఇండ్లు లేని కారణముగా కార్పొరేషన్ వారు తిరిగి స్వాధీనము చేసుకొనుటకు గాను ఒక అన్–క్లయిమ్డ్ లిస్ట్‌ను తయారు చేసినట్లుగా తెలిసినదనియూ ఆ లిస్టు నందు పేర్కొన్న వారికి కూడా జి.ఓ.ఎమ్.ఎస్. నెం.**1542** ప్రకారము రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా శ్రీ కె.రాజశేఖర్, **42**వ డివిజన్ కార్పొరేటర్ ప్రతిపాదించగా సి.ఆర్. నెం.**772**, తేది: **30-01-2006** నందు సమగ్ర సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. ఈ విషయమై టి.పి.ఎస్.-**2** గారు తమ రిమార్కులతో ఆఫీసు వారు చేసిన సర్వే ప్రకారము **531** అన్–క్లయిమ్డ్ ప్లాట్లుగా గుర్తించబడిన వనియూ, అందులో **209** ఖాళీ ప్లాట్లు అనియూ, **322** ప్లాట్లలో కట్టడములు ఉన్నవనియూ వాటికి నిబంధనలకు లోబడి, అర్హతలనుబట్టి రిజిస్ట్రేషన్ చేయు ప్రక్రియ కొనసాగునని తెలియపరచిన ఆఫీసు సూచనలను కార్పొరేషన్ వారి ముందు ఉంచడమైనది. **(ఆర్.సి.జి1-818/98).**

**15/295**-కౌన్సిల్ వారి తీర్మానము నెం.755, ది.30-01-2006 నందు శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ డివిజన్ కార్పొరేటర్ గారు యాబది వేలు జనాభా కలిగిన తమ డివిజన్‌లో ప్రజల సౌకర్యార్థము పన్నులు, ఇతర చెల్లింపుల కొరకు హౌసింగ్ బోర్డు కాలనీ యందు ఇ-సేవా కేంద్రము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించగా ఆఫీసు రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

సర్కిల్-1 పరిధిలో ఈ క్రింది తెలిపిన ప్రదేశములలో ఇ-సేవా కేంద్రములు ప్రజలకు అందుబాటులో కలవు.

1) భవానీపురం షాపింగ్ కాంప్లెక్స్ నందు
2) విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము నందు
3) కాళేశ్వర రావు జనరల్ మార్కెట్ నందు
4) చిట్టినగర్, సర్కిల్-1 కార్యాలయ ప్రాంగణము నందు

అందుపై హౌసింగ్ బోర్డు కాలనీలో ఇ-సేవా కేంద్రము ఏర్పాటు ప్రతిపాదన ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఆమోదము పొంది, టెండర్లు పిలువగా టెండర్లు ఆమోదించు సమయములో సదరు ప్రాంతములో ఇ-సేవా కేంద్రము ఏర్పాటు చేసిన యెడల కొద్ది మంది వినియోగదారులకు మాత్రమే ఉపయోగపడుననే భావముతో సదరు టెండర్లను రద్దుపరచినట్లుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1 గారు తెలియజేసినందున, సదరు విషయమును కౌన్సిల్ వారి ముందుంచుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎసి1-ఎ1-16658/06).

**16/296**- గౌరవనీయులైన 6వ డివిజన్ కార్పొరేటర్ గారు పాత ఎలక్షన్ 50 డివిజన్‌ల ప్రకారము డోర్ నెంబర్లు ఉన్నట్లుగానూ, ప్రస్తుతం 59 డివిజన్‌లు అయినందున ఆ ప్రకారము డోర్ నెంబర్లు మార్పించవలసినదిగాను ఆ విధముగా ప్రతి డివిజన్ ప్రతి వీధి ముందు ఆ వీధి పేరు, ఆ వీధిలోని డోర్ నెంబర్లు కలిగిన బోర్డులను పెట్టించవలసినదిగాను కౌన్సిల్ వారికి ప్రతిపాదించగా కౌన్సిల్ వారు ఆఫీసు రిమార్కులు కోరుతూ నెం.648, ది.29-12-2005 తేదీ గల తీర్మానములో కోరియున్నారు.

డోర్ నెంబర్లను ఎలక్షన్ డివిజన్‌ల ప్రకారము యివ్వరనియు, డోర్ నెంబర్లను మౌలికముగా లొకాలిటీ నెం., వీధి నెం., మరియు యింటి నెంబరు యిచ్చెదరనియు ప్రస్తుతము చాలా కుటుంబములను నదీ గర్భములో, కాలువ ఒడ్డున మరియు యితర అభ్యంతరకరమైన మురికివాడల ప్రజలను తొలగించి యితర చోట్ల పునరావాసము కల్పించినందువలన, డోర్ నెంబరు పద్ధతిని శాస్త్రీయ పద్ధతిలో చేయవలసిన అవసరము ఉన్నదనియు ఆ విధముగా యాక్షన్ ప్లాను తయారుచేసి అవసరమయితే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వున్న పద్ధతిగా ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి చర్య తీసుకొనబడునని ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.జి7-23123/2004).

శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**17/297**- స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన (S.J.S.R.Y.) నిధుల వినియోగానికి సంబంధించి పర్యవేక్షణకు, తగు నిర్ణయాలు గైకొనుటకు అన్ని పార్టీలకు సంబంధించిన కార్పొరేటర్లతో కమిటీని ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.235, తేది: 30-08-06 నందు వాయిదా వేయడమైనది).

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**18/298**- అజిత్‌సింగ్ నగర్, శాంతి నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతములలో ఈ మధ్య కాలంలో వర్షాలుపడి దోమలు విపరీతముగా పెరిగినవి. అందువలన ప్రజలు అనారోగ్యానికి గురవుచున్నారు. చికున్ గున్యా లాంటి వ్యాధులతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. కనుక దోమలు నివారణకు ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల కంటే ఇంకా ఎక్కువ చర్యలు తీసుకొని దోమల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొనగలరు.

శ్రీమతి పెమ్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**19/299**-దేవినగర్ మొదటి రోడ్‌కు ఎడమ వైపు క్రాస్ రోడ్స్‌కు సి.సి.రోడ్స్ వేయగలందులకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**20/300–** దేవినగర్ 7వ రోడ్‌కు ఇరు వైపుల సైడ్ డ్రైన్స్ నిర్మించి డబ్ల్యు.బి.యం., రోడ్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**21/301–** బుడమేరు మద్యకట్ట విజయదుర్గా నగర్‌లోని కొబ్బరి తోట ప్రాంతంలో రబ్బిష్ రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి.జానారెడ్డి, **56**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–</u>

**22/302–** నూజివీడు ప్రధాన రహదారిపై క్రొత్త డాబాకొట్ల నుండి పోలీస్ స్టేషన్ వరకు ప్రధాన మంచినీటి పైప్ లైన్ రోడ్డు మద్యలో ఉండి, భారీ వాహనముల దాటికి ప్రతి వారానికి ఒక చోట లీకు ఏర్పడుచూ మంచినీరు కలుషితం అవడమే కాకుండా రద్దీ సమయాలలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుచున్నవి. ఈ యొక్క ప్రధాన పైపు లైనుని మార్చి రోడ్డుకి ఎడమ ప్రక్కగా మార్జిన్ నందు ఏర్పాటు చేయుటకు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం., స్కీమ్ నందు చేర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి.జానారెడ్డి, **56**వ వార్డు మెంబర్ మరియు</u>
<u>శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన :–</u>

**23/303–** విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగం అధికార్లు విజయవాడ నగరం మొత్తం **59** డివిజన్లలో బి.సి.లకి ఋణాలు మంజూరు చేస్తామని చెప్పి ప్రతి డివిజన్ నందు కొంత మంది బి.సి.లకు వ్యక్తిగతంగా కాని సంఘాలుగా గాని ఋణాలు మంజూరు చేస్తామని (పరికరాల కొరకు) చెప్పిన దరిమిలా అప్లికేషన్‌లు ఇవ్వడం జరిగినది. నెలలు తరబడి గడుస్తున్నా, దీనిపై ఏ చర్య తీసుకోవడం జరుగలేదు. కావున బి.సి.లకి వెంటనే ఋణాలు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల రమణారావు, **54**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–</u>

**24/304–** **54**వ డివిజన్ అజిత్ సింగ్ నగర్ నందు కొన్ని రోడ్ల ప్రక్కన గడ్డిబాగా పెరిగినందు వలన దోమలు విపరీతముగా వున్నవి. శానిటరీ వారు ఆ గడ్డిని పారలతో చెక్కించటం జరుగుతుంది. అయినా మరలా గడ్డి ఆ ప్రదేశములో పెరుగుతుంది. శాశ్వతముగా గడ్డి పెరగకుండా వుండాలంటే యాసిడ్ స్ప్రే చేయగలిగినచో గడ్డి మరలా పెరగదు. కనుక యాసిడ్ స్ప్రే చేయించవలయునని ప్రతిపాదన.

<u>శ్రీ ఎ.వి.కిరణ్ కుమార్, **50**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–</u>

**25/305–** కేదారేశ్వర పేట **3**వ మరియు **4**వ లైన్‌లో వున్నటువంటి మంచి నీటి పైప్ లైన్లు పాతవి అవటంచేత పాడైపోయి అవి మురుగునీటితో కలిసి కలుషితమై త్రాగటానికి పనికిరావటం లేదు. కావున యీ రెండు వీధులలో పైప్ లైన్‌లు మార్చవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**26/306–** కుద్దూస్ నగర్ లోకోషెడ్ రోడ్డు పూర్తిగా పాడైపోయి ప్రజలకు తీవ్ర అసౌకర్యముగా వున్నది. భూగర్భ డ్రైనేజి పైప్ లైన్, యీ రోడ్డులో వేయవలసియున్నందున, యీ రోడ్డుకి ప్యారలల్‌గా వున్న **20** అడుగుల రోడ్డును అభివృద్ధిచేసి, బైపాస్ రోడ్డుకు ఆనుకొనివున్న **9** తాటాకు పాకలను తొలగించి, రోడ్డును పునరుద్దరించవలసిందిగా మరియు ఆ **9** యిళ్ళ వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**27/307 –** కేదారేశ్వరపేట మ్యాంగో మార్కెట్ నందు షుమారు వెయ్యి మంది కార్మికులు పనిచేయుచున్నారు. వీరికి లెట్రిన్స్ సౌకర్యం లేక తీవ్ర యిబ్బందులకు గురిఅవుతున్నారు. మ్యాంగో మార్కెట్‌లోని కళ్యాణ మండపమునకు సమీపములో వున్న ఖాళీ స్థలము నందు పబ్లిక్ లెట్రిన్స్ నిర్మించవలసిందిగా ప్రతిపాదించట మైనది.

**28/308–** కుద్దూస్ నగర్, బైపాస్ రోడ్డు ప్రక్కన వున్న స్లమ్ ఏరియాలో సుమారు **30** యిళ్ళు వున్నవి. యీ ప్రదేశములో మంచి నీటి సరఫరా లేనందువల్ల, యిక్కడ పబ్లిక్ ట్యాప్స్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రతిపాదించటమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

29/309- ఐ.ఎల్.సి.ఎస్., వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టిస్తామని కౌన్సిల్ తీర్మానము చేశాము. యు.సి.డి. సెక్షన్‌కు దాదాపు 4,000 అప్లికేషన్సు వచ్చినవి. ఇంత వరకు కట్టడం మొదలు పెట్టలేదు. త్వరగా మొదలుపెట్ట వలసినదిగా ప్రతిపాదన.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

30/310- పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్ (PPP) తరహాలో గోవిందరాజులు మార్కెట్, మహంతి మార్కెట్, అన్సారీ పార్కులలో క్లెస్టర్ కమర్షియల్ కాంప్లెక్స్, బృంధావన్ కాలనీలోని పాత మునిసిపల్ క్వార్టర్స్‌లో ఆల్ట్రా మోడరన్ కమర్షియల్ కాంప్లెక్స్, విద్యాధరపురంలోని లేబర్ కాలనీ వద్దనున్న స్థలంలో మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికై ''ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్'' ఆహ్వానిస్తూ జారీ చేసిన నోటీసును రద్దుపర్చవలసినదిగాను, ఈ ప్రక్రియను పూర్తిగా నిలిపివేయవలసిందిగాను ప్రతిపాదించడమైనది.

31/311- ఆస్థి పన్నును పెంపుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. నెం.466, 467లను తక్షణమే ఉపసంహరించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

32/312-ఆస్తి పన్ను పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని, జారీ చేయబడిన జి.ఓ. నెం.466, 467లను ఉపసంహరించుకోవాలని, ప్రజలపై అదనపు ఆర్థిక భారానికి అవకాశం కల్పించుచున్న ఈ జి.ఓ.లను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

33/313-విజయవాడ నగర ప్రజలపై మోయలేని విధముగా రాష్ట్ర ప్రభుత్వము ఆస్తి పన్ను పెంచడము వలన పేద, మధ్య తరగతుల ప్రజలపై అధిక భారం అవుతుంది. పెంచిన పన్నును రద్దుచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

34/314- మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిష్ట్రరు కాని గృహములకు ఇంటి పన్ను పేరు మార్చుట లేదు. విజయవాడ నగరంలో చాలా మంది గృహ యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేదు. సదరు గృహ యజమానులు ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు వారి గృహములను రూ.100/-లు స్టాంపు పేపర్ల మీద వ్రాయించి అమ్మకాలు, కొనుగోలు జరుపుట జరుగుచున్నది. కొనుగోలుదారుల పేరు మీద ఇంటి పన్ను మార్చే విధంగా కౌన్సిల్‌లో ప్రతిపాదన చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

35/315- 58వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్, వడ్డెర కాలనీ పార్కులలో పిచ్చిచెట్లు పెరిగి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారినవి. అక్కడ వున్న ప్రజలు స్లమ్ ప్రాంత ప్రజలు వర్షా కాలం దోమల వలన తీవ్ర అనారోగ్యానికి గురి అగుచున్నారు. కావున వెంటనే ఆ పార్కులలో మట్టితో మెరకచేసి పార్కుల అభివృద్ధికి కృషి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

36/316- 59వ డివిజన్‌లోని బి.వి.సుబ్బారెడ్డి హైస్కూలులోని బల్లలు (టేబుల్స్) లేక పిల్లలు క్రింద కూర్చొనుటకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక స్కూలు గదుల్లో బల్లలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

37/317- 59వ డివిజన్‌లోని కుందావారి కండ్రిక గ్రామములో డోర్ నెంబర్లు లేక స్థానిక ప్రజలు సమస్యలకు గురిఅవుతున్నారు. కనుక వెంటనే డోర్ నెంబర్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

38/318- ప్రజలపై పన్నుల భారాన్ని మోపే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.460, 467లను తక్షణమే ఉపసంహరించాలని కోరుతూ తీర్మానించడమైనది.

<u>శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

39/319- 54వ డివిజన్‌లో 39 (ఆర్) బ్లాకులో Dr.Mathews గారి యింటి ముందు రోడ్డు బి.టి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదన.

40/320- 38 (ఆర్) బ్లాకులో పడమర నుండి తూర్పు వైపు వెళ్ళు రోడ్డు బి.టి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదన.

41/321- నగరంలోని కేబుల్ ఆపరేటర్స్ (కలెక్షన్ ఏజెంట్స్) నుండి ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ కట్టమనియు కట్టని వారి దగ్గర యాంప్లిఫయిర్ తీసుకెళ్ళుచూ సీజ్ చేయుచూ యిబ్బంది పెట్టుచున్నారు. మేము కాదు కట్టవలసినది యం.యస్.ఓ.లు కట్టాలి అని కేబుల్ ఆపరేటర్స్ అంటున్నారు. చట్ట ప్రకారము ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ ఎవరు కట్టాలో నిర్ణయించి వారి దగ్గర వసూలు చేయవలసినదిగా ప్రతిపాదన.

<u>శ్రీ ఎరుబోతు రమణా రావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

42/322- 52వ డివిజన్ నందమూరి నగర్ నందు రోడ్లు అన్నీ పూర్తిగా పాడైపోయినాయి. అక్కడ ప్రజలు చాలా బాధలు పడుచున్నారు. పాడైపోయిన రోడ్ల స్థానములో రబ్బిష్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

43/323- ఇప్పటికే మోయలేని పన్నుల భారాన్ని మోస్తున్న ప్రజలపై తాజాగా ఆస్తి పన్ను పెంపు భారాన్ని మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా జి.ఓ. నెం.466, 467లను విడుదలచేసి విజయవాడ నగర ప్రజలకు ఇబ్బందిపెట్టే విధానాన్ని నిలుపుదల చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి కోగంటి విమలకుమారి, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

44/324-కార్పొరేషన్ సర్కిల్-1, సర్కిల్-2, సర్కిల్-3 కార్యాలయాలు అన్ని విభాగాలు మినీ కార్పొరేషన్ కార్యాలయాల మాదిరిగా తీర్చిదిద్దుటకు ప్రతిపాదిస్తున్నాను. కార్యాలయాలలో అధికారి రూములను ఎ.సి.లు ఏర్పాటుచేస్తే పని విధానము మెరుగు ఆవుతుంది. కావున వారి కార్యాలయములు ఎ.సి.లు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

45/325-విజయవాడ నగరంలో ప్రస్తుతం చిన్నపాటి వర్షాలకి వివిధ ప్రాంతాలు పూర్తిగా జలమయమవుచున్నవి. అందువలన ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. వర్షాలకి నగరంలో డ్రైయిన్లు సక్రమంగా లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. కావున నగరంలో డ్రైనేజి వ్యవస్థ మెరుగుపరచి మురుగునీరు సక్రమంగా ప్రవహించునట్లు చేయుటకు తగిన ప్రణాళికలు తయారు చేసి కౌన్సిల్ ముందుంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

46/326-విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాలల్లో ఉర్దూ సెక్షన్లు విద్యా భోదన లేక పోవడం వలన ఆయా ప్రాంతాలలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున నగరపాలక సంస్థ పాఠశాలల్లో ఉర్దూ సెక్షన్ విద్యా భోదన చేయుటకు అవసరమైన ప్రాంతాలు తక్షణమే సర్వే జరిపి ఉర్దూ సెక్షన్లు ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

47/327- నగరంలోని వివిధ డివిజన్‌లలో అవసరమైన చోట్ల విద్యుత్తు స్తంభాలు ఏర్పాటుచేసి, ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ కౌన్సిల్ చేసిన తీర్మానాలను వెంటనే అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**48/328–** విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలోని బ్రిడ్జిలపై ఉన్న ఫుట్‌పాత్‌లు, రైలింగ్స్, అప్రోచ్ రోడ్లు పూర్తిగా పాడై నగర ప్రజానీకం తీవ్ర అసౌకర్యాలకు గురిఅవుచున్నారు. కావున అన్ని బ్రిడ్జిలపై ఉన్న ఫుట్‌పాత్‌లు, రైలింగ్స్, అప్రోచ్ రోడ్లు యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**49/329–** నగరంలోని వివిధ స్మశాన వాటికలలో వున్న షెడ్లు సక్రంగా లేవు మరియు నీటి సదుపాయం కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున స్మశాన వాటికలో షెడ్లు రిపేర్లుచేసి, వాటర్ సదుపాయం సక్రమంగా ఉండునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగాను, స్మశాన వాటికల నిర్వహణ సక్రమంగా ఉండునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ నూకల నాగేశ్వర రావు, **39**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–</u>

**50/330–** విజయవాడలో ఒన్ టౌన్ నందు గల భవానీపురం మరియు **39**వ డివిజన్‌లో వున్న **16** వీధుల నందు రోడ్డుకు అడ్డముగా అయిరన్ గడ్డర్‌లు వేసినారు. దీని వలన ట్రాఫిక్‌కు అంతరాయము ఏర్పడుచున్నది. వెంటనే కార్పొరేషన్ వారు గడ్డర్‌లు తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దాసరి దాస్ ప్రకాష్, **16**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–</u>

**51/331–** కృష్ణలంక ప్రాంత జనాభా మొత్తానికి ఉపయోగపడే విధంగా చలసాని నగర్ రాణిగారితోటలోని సిమెంట్ గోడౌన్ ప్రక్కనున్నటువంటి కమ్యూనిటీ హాల్‌ను ఇ–సేవ కేంద్రాన్ని ఏర్పటు చేయవలసినదిగా కోరుచున్నాము. గతంలో మున్సిపల్ కమీషనర్ గారు డివిజన్ పర్యటనకు వచ్చినప్పుడు ఇక్కడ ప్రజలు, ఇ–సేవ కేంద్రం విషయమై ప్రస్తావించగా అధికారులను వెంటనే ఇ–సేవ కేంద్రం ఏర్పాటు చేయవలసినదిగా అధికారులను సూచించినారు. అయినప్పటికీ అధికారులు ఏ చర్యా తీసుకొనలేదు. కనుక వెంటనే ఇ–సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**52/332–** చలసాని నగర్ రాణిగారి తోటలోని రామాలయం ప్రక్కన వున్నటువంటి అరవై అడుగుల ఫీడర్ రోడ్డులో కరెంటు స్తంభాలు మాత్రమే వున్నవి. లైట్లు లేవు. ఈ ప్రాంతములో చీకటి పడగానే అసాంఘిక కార్యకలాపాలు జరిగే అస్కారం వున్నది. కావున ఈ రోడ్డులో యస్.వి. ల్యాంపులు **'5'** ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**53/333–** చలసాని నగర్ రాణిగారితోటలోని రామాలయం ప్రక్క నున్నటువంటి పార్కుకు ఐరన్ మెష్ గతంలో వేసియున్నారు. కానీ క్రికెట్ ఆడే పిల్లలు, ఆకతాయిలు మెష్ దూకడం వలన మరియు గాలికి మెష్‌పడి పోయినది. కనుక రామాలయం దగ్గర నుండి సిమెంట్ గోడౌన్ వరకు వున్న పార్కుకి ముందు భాగంలో నాలుగు అడుగుల ఎత్తులో గోడను నిర్మించి దాని మీద ఐరన్ మెష్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**54/334–** చలసాని నగర్, రాణిగారితోటలో రామాలయం ప్రక్కనున్నటువంటి ఫీడర్ రోడ్డుకి ఇరు వైపులా రామాలయం మొదటి నుండి సిద్దెం నాగేంద్ర రెడ్డి ఇంటి వరకు గల ఫీడర్ రోడ్డుకు ఇరు వైపులా మొక్కలు నాటి వాటికి ''ట్రీ'' గార్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**55/335–** **15, 16** డివిజన్స్‌లోని తారక రామా నగర్ ప్రాంతములో ఈ మద్య వరదలు వచ్చినపుడు ఈ ప్రాంతములోని బోర్లు అన్నీ కూడా పాడైనవి. కావున తక్షణమే ఈ ప్రాంతములో **'5'** బోర్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కోరాడ రామ్మోహన రావు, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**56/336**– కృష్ణా నదికి వరదలు వచ్చిన సందర్భముగా కృష్ణలంక 24వ డివిజన్ పద్మావతి ఘాట్ నుండి వాంబే కాలనీ ఎ, సి బ్లాకులలో స్థానిక ప్రజల్ని తరలించి యిళ్ళ స్థలాలు కేటాయించినారు. ఈ ఇళ్ళ స్థలాలు పూర్తిగా లోతట్టు ప్రాంతం కావడం వలన వర్షాలకి పూర్తిగా జలమయమవుచున్నవి. స్థానిక ప్రజలు నివాసయోగ్యంనకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఇళ్ళ స్థలాలు మెరక చేయుటకు అవసరమైన రబ్బిష్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**57/337**–కృష్ణా నదికి వరదలు వచ్చిన సందర్భంగా 24వ డివిజన్ కృష్ణలంక పద్మావతి ఘాట్ నుండి స్థానిక ప్రజల్ని వాంబే కాలనీ ఎ, సి బ్లాకులకు తరలించి ఇళ్ళ స్థలాలు కేటాయించారు. ప్రజలు ఏర్పాటు చేసుకున్న ఇళ్ళకు కరెంటు సౌకర్యం తదితర అవసరాలు సమకూర్చుకొనుటకు అవసరమైన అలాట్‌మెంట్ గుర్తింపు కార్డులు యివ్వలేదు. కావున ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారందరికీ వెంటనే అలాట్‌మెంట్ గుర్తింపు కార్డులు యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**58/338**–విజయవాడ నగరంలో చికున్ గున్యా, ఇతర జ్వరాలు, అనేక అంటు వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున విష జ్వరాలు ప్రబలకుండా అదుపు చేయుటకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**59/339**– 19వ డివిజన్‌లోని కాజా ముసలయ్య వీధి, కొమ్మతోటి సుబ్బారావు వీధి, పబ్బతి దుర్గా ప్రసాద్ వీధుల నందు గత 25 సంవత్సరముల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజి పైపు లైనులు చిన్న సైజులో ఏర్పాటు చేయడం వలన ప్రస్తుత జనాభా పెరిగి డ్రైనేజి కనెక్షన్లు విపరీతంగా పెరగడం, పైపు లైను తరచూ పొంగి ప్రవహించడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి, అనారోగ్యాలకు గురి అవుచున్నారు. కావున పై తెల్పిన వీధులలో భూగర్భ డ్రైనేజి పైపు లైను మార్పుచేసి పెద్ద సైజు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**60/340**– 19వ డివిజన్ నిమ్మతోట సెంటర్ సీతారాంపురం ఇజ్జాడ అప్పలనాయుడు వీధి, కొండ ప్రాంతం 4వ సందులో సైడు డ్రైన్స్, 7వ సందులో మెట్లు పాడైనవి. కావున వెంటనే సైడ్ డ్రెయిన్స్, మెట్లు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**61/341**– మన్యం వీరుడు, విప్లవ యోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడ గడలాడించిన కీ॥ శే॥ అల్లూరి సీతారామరాజు గారి యొక్క కాంస్య విగ్రహమును దాతల సహకారంతో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 'శ్రీ కనకదుర్గమ్మ వారధి కూడలి ప్రాంతము' లో ప్రతిష్ఠించుటకు అవకాశం కల్పించాలని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**62/342**– ప్రకృతి వైపరీత్యాలొచ్చాయనీ, తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయనే పేరిట తొలగించబడ్డ పేదలను పునరావాస ప్రాంతాలకు తరలించారు. తరలించబడ్డ పునరావాస ప్రాంతంలో నివాసయోగ్యమైన స్థితి కల్పించేందుకు, తగు మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు తక్షణం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**63/343-** 14వ డివిజన్‌లోని కార్పొరేషన్ వారి పాత డంపింగ్ యార్డు స్థలంలో డిస్నీ ల్యాండ్ నిర్మించినట్లయితే శర వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ నగరానికి తలమానికంగా ఉన్న బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, వ్యాపార వాణిజ్య కేంద్రాలకు దగ్గరగా ఉండటమే కాకుండా కృష్ణా నది ఒడ్డున ఉండుట కారణంగా అన్ని సమయాలలో వచ్చేటటువంటి సందర్శకులకు ఆహ్లాదపరిచే విధంగా ఉంటుంది. కాబట్టి డిస్నీల్యాండ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**64/344-** రాణిగారితోటలో 15, 16వ డివిజన్ అందు కార్పొరేషన్ వారు ఇళ్ళు కొనుగోళ్ళు, అమ్మకములు జరిగినప్పుడు ఇంటి పన్ను మార్పు చేయుటకుగాను కొంత రుసుము కట్టించుకొని, ఇంటి పన్ను పేరు మార్చే విధానమును ఈ మధ్య కాలములో ఆపివేసినారు. కావున ఈ యొక్క ఇంటి పన్ను పేరు మార్పు పద్ధతి పరిశీలించి, మరలా పాత పద్ధతి ప్రకారము ఇంటి పన్ను పేరు మార్చే విధానాన్ని కొనసాగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**65/345-** విజయవాడ నగరంలో వ్యక్తిగత మరుగుదొడ్లులేని యిళ్ళను గుర్తించి ఐ.ఎల్.సి.ఎస్., పథకం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**66/346-** నగరంలోనికి, పాత బస్తీలోనికి రాత్రి వేళల్లో లారీల ప్రవేశానికి అనుమతించాలని, పాత బస్తీలో రోడ్లపై వేసిన గడ్డర్లు తొలగించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తింపబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

67/347-ఒన్ టౌన్‌లో మెయిన్ అవుట్ ఫాల్ డ్రైయిన్ (వెహికిల్ డిపో వద్ద) నుండి వచ్చు అవుట్ ఫాల్ డ్రైయిన్‌ను బుడమేరకు డైవర్షన్ చేసే వద్ద మోటార్స్ కెపాసిటీ చాలక డ్రైయిన్ నిండిపోయి ఒన్‌టౌన్ ప్రాంతమంతయూ నీరు నిలువ ఉండి ఒన్‌టౌన్ ప్రాంతము (ముఖ్యముగా వర్షాలు పడే సమయములో) జలమయము అగుచున్నది. దీని వలన వైరల్ ఫీవర్‌లు, అంటురోగాలు, దోమలు పెరుగుటకు ఎక్కువ ఆస్కారము కలదు. కావున ఈ సమస్య పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

68/348-విజయవాడలో ఆస్తి పన్ను పునర్వ్యవస్థీకరణ జోనల్ విధానం ద్వారా రీ-ఎసెస్‌మెంట్లు లోపభూయిష్టంగా వున్నవి. 14వ డివిజన్‌లోని బాలాజీ నగర్ గీతా నగర్‌లలో 25 సంవత్సరాలు పైబడిన భవనాల విషయములో ఆస్తి పన్ను మదింపు సక్రమముగా జరుగ లేదు. భవన వయో పరిమితులను ఎక్కడ కూడా ఆస్తి పన్ను మదింపులో అమలుపరచిన సందర్భాలు లేవు మరియు 14వ డివిజన్ గీతానగర్ అడ్డ కట్ట దగ్గర నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు కృష్ణా నది వరదల కారణంగా ప్రతి సంవత్సరం గృహాలు పాక్షికంగా దెబ్బతినుట జరుగుచున్నందున పై ప్రాంతాన్ని జోన్ నెం.1బి లో చేర్పించవలసినదిగాను జోనల్ విధానం ద్వారా చేపట్టినటువంటి ఆస్తి పన్ను రీ-ఎసెస్‌మెంట్ ద్వారా గృహ యజమానులకు ఇచ్చిన డిమాండులలో ఇంతకు ముందు పన్ను కంటె 4 రెట్లు అధికంగా ఉన్న సందర్భములు కోకొల్లలుగా వున్నవి. ఒకేసారి ఇంతరెట్టింపు ఉండటం వలన ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి ఉన్నందువలన మరియు ఆస్తి పన్ను మదింపు విధానాన్ని ప్రతి గృహ యజమానికి సొంత అద్దె, వ్యాపార, సర్వీస్ ఏ వర్గం వారైతే వారికి అర్థమయ్యే రీతిలో ఒక సమగ్రమైన మ్యాప్ ద్వారా తెలియపరచి వారికి గల అనుమానాలను లిఖిత పూర్వకంగా తెలియజేసే విధానాన్ని అవలంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యస్.పి. గ్రిట్టన్, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

69/349-18వ డివిజన్‌లోని ఉడ్‌పేట, సెవెంత్ డే చర్చి వీధిలో బొకినాల అజరయ్య ఇంటి వద్ద నుండి డోర్ నెం.36-5-8/3 నుండి మొగల్‌రాజపురం డొంక రోడ్డు యం.కె. గాంధీ స్కూల్ వరకు డోర్ నెం.40-7-22 వరకు గల రోడ్డుకు ఇరు వైపుల సి.సి. సైడ్ డ్రైన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

70/350- 18వ డివిజన్‌లోని ఉడ్‌పేట, లక్ష్మీపురం గౌస్ వీధిలో ఈనాటికి సైడ్ డ్రైన్స్ లేకపోవుట వలన చిన్నపాటి వర్షమునకు కూడా వర్షపు నీరు రోడ్లపై నిలబడి రోడ్లు పాడవుచున్నవి. కావున ఠః గౌస్ వీధికి డోర్ నెం.40-1/1-9/బి నుండి 40-1/1-25 డోర్ నెంబర్ వరకు రోడ్ కిరువైపుల సి.సి. సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించు చున్నాను.

71/351- 18వ డివిజన్‌లోని లబ్బీపేట, లక్ష్మీపురం రామమూర్తి రోడ్‌లోని డా॥ రామమూర్తి ఇంటి దగ్గర నుండి డోర్ నెం.40-7-16 నుండి డా॥ యస్.వి.రంగారావు హాస్పిటల్ డోర్ నెం.40-1/1-19 రోడ్డుకు ఇరు వైపులా సి.సి. సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. ఠః రామమూర్తి రోడ్‌లో ఇప్పటి వరకు సైడ్ డ్రైయిన్స్ లేనందువలన చిన్నపాటి వర్షానికి గాని, డ్రైయినేజి నీరు బి.టి.రోడ్డు మీద నిలిచిపోవుట వలన ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది. వెంటనే ఈ రోడ్డుకు సి.సి. సైడ్ డ్రైయిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

72/352 -గౌ॥ మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు వారి మేయరు పదవి నుండి తప్పుకొనుచున్నానని తెలియజేస్తూ, ది.09-10-2006న లేఖ సమర్పించియున్నారు. సదరు లేఖ సారాంశము ‘‘గౌ॥మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు వారు 2005, అక్టోబర్ 7వ తేదీ నుండి మేయరు బాధ్యతలు తీసుకుని, ఒక సంవత్సర కాలము భాధ్యతలను సక్రమంగా నిర్వహించి తగు న్యాయము చేసినాననియు, మేయరు పదవీ బాధ్యతల నుండి తప్పుకొనుచున్నాననియు, ది.09-10-2006న లేఖ సమర్పించియున్నారు. విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టము -1955లోని సెక్షన్-92(1) ప్రకారము కౌన్సిల్ వారి ఆమోదము పొందిన తేదీ నుండి రాజీనామా అమలులోనికి వచ్చును. కావున శ్రీమతి తాడి శకుంతల గారు, మేయరు పదవీ భాధ్యతల నుండి తప్పుకొనుచున్న విషయములో తగు నిర్ణయము చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందు పై అంశము ఉంచడమైనది.

(ఆర్.సి.యం.1-49683/05).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.06-10-2006 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభ్యుల హాజరు

1. శ్రీమతి తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
6. శ్రీమతి నల్లూరి ఉషారాణి
7. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
8. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
9. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
10. శ్రీమతి కోగంటి విమలకుమారి
11. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
12. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
13. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
14. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
15. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
16. శ్రీమతి కాజా సరోజ
17. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
18. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
19. శ్రీ అడపా శేషగిరి
20. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
21. శ్రీ కోరాడ రామ్మోహన రావు
22. శ్రీ బుద్దా జగన్నాథం
23. శ్రీ యలకల చలపతి రావు
24. శ్రీ ఖాదర్
25. శ్రీ పత్తి నాగేశ్వర రావు
26. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
27. శ్రీ తాజ్‌నోత్ దాసు
28. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
29. శ్రీమతి కోళ్ళ సుధారాణి
30. శ్రీ షేక్ కరిముల్లా
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
36. శ్రీ నూకల నాగేశ్వర రావు
37. శ్రీమతి మల్లికా బేగం
38. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
39. శ్రీ కునుకు రాజశేఖర్
40. శ్రీమతి వీరమాచినేని లలిత
41. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
42. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
43. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
44. శ్రీ మీసాల రాజేశ్వర రావు
45. శ్రీ దోనేపూడి శంకర్
46. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
47. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
48. శ్రీ ఎరుబోతు రమణారావు
49. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
50. శ్రీ గోగుల రమణారావు
51. శ్రీ చిగురుపాటి బాబూరావు
52. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
53. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
54. శ్రీమతి మురిపాల సత్యవతి
55. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-ఆఫీషియో సభ్యులు:-

56. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
విజయవాడ పశ్చిమ నియోజక వర్గము.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

57. శ్రీ సంపర రామ్మోహన రావు
58. శ్రీ కోరాడ విజయ కుమార్
59. శ్రీమతి చలపాటి లలితా దేవి
60. శ్రీమతి కడియం చారమ్మ
61. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

సంతాప తీర్మానములు :-

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, రచయిత, క్రీడాకారులు శ్రీ వేములపల్లి గోపాల కృష్ణమూర్తి గారు (86) ది.27-09-2006న బుధవారం రాత్రి 11 గంటలకు స్థానిక అరండల్‌పేటలోని స్వగృహంలో మృతి చెందారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

కాంగ్రెస్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ సామంతపూడి వెంకటేశ్వర రాజు గారు (85) ది.01-10-2006న ఆదివారం మృతి చెందినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ సుంకర సుబ్బారావు గారు (93) ది.02-07-2006 న మృతి చెందినారు. వారి మృతి పట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

**1/281** – ధృవపరచడమైనది.

**2/282** – ప్రశ్నలు – జవాబులు

సభ్యుల ఆమోదముతో ఈ క్రింది అంశములను ముందుగా చర్చించడమైనది :

**31/311, 32/312, 33/313, 38/318** మరియు **43/323**వ అంశములపై
ప్రతిపాదిత తీర్మానము – ''వాయిదా వేయడమైనది.''

1) పై ప్రతిపాదిత అంశములైన **33/313, 38/318** మరియు **43/323**వ అంశముల తీర్మానములపై శ్రీ ఎరుబోతు రమణారావు, **52**వ వార్డు మెంబర్ గారు సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ పత్తి నాగేశ్వర రావు, **28**వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> :

''పై తెలిపిన అంశములకు సంబంధించి విజయవాడ నగర ప్రజలపై మోయలేని భారము అవుతున్న ఆస్తి పన్నుకు జి.ఓ.లు: **466, 467**లను తక్షణమే రద్దుపర్చవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ తీర్మానించవలసినదిగా కోరుచున్నాను.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **52** మంది సభ్యులకుగాను **28** మంది అనుకూలముగా ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము ఆమోదించబడినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

2) పై ప్రతిపాదిత అంశము నెం.**31/311**వ తీర్మానముపై శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ దోనేపూడి కాశీనాథ్, **23**వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> :

''ప్రతిపాదనను ఆమోదించడమైనది''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **52** మంది సభ్యులకుగాను **28** మంది అనుకూలముగా ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము ఆమోదించబడినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

3) పై ప్రతిపాదిత అంశము నెం.**32/312**వ తీర్మానముపై శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశ పెట్టగా, శ్రీ డి.వి.రమణ బాబు, **31**వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> :

'' ఆస్తి పన్ను పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను అమలుపర్చుటకుగాను జారీ చేసిన జి.ఓ. నెం.**467**ను తక్షణమే ఉపసంహరించవలసినదిగాను సదరు జి.ఓ.లో కార్పొరేషన్ చట్టములోని **679E** ని అమలు చేయాలని సూచించడం జరిగినది. సదరు **679E** ని కార్పొరేషన్ చట్టము నుండి గతములో తొలగించడం జరిగినది. కావున చట్ట వ్యతిరేకమైన ఈ **467** జి.ఓ.ను

రద్దు చేయవలసినదిగా తీర్మానించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **52** మంది సభ్యులకుగాను **28** మంది అనుకూలముగా ఓటు చేసినారు.

కావున, పై మూడు సవరణ తీర్మానములు ఆమోదించబడినవనియూ, ప్రతిపాదిత తీర్మానములు వీగిపోయినవని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**3/283** – ~~ఈ~~ క్రింది వ్యాపారుల వద్ద నుండి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు తగ్గించి వసూలు చేయవలసినదిగా తీర్మానించుచూ మిగతా వ్యాపారుల వద్ద నుండి ఆఫీసు వారి సూచన ప్రకారము డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు వసూలు చేయవలసినదిగా ఆమోదించడమైనది.

| వ్యాపార వివరములు | డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు రుసుము |
|---|---|
| పండ్ల రసముల అమ్మకము | రూ.300/- |
| సెల్‌ఫోన్‌ల సర్వీస్ | రూ.300/- |
| డార్మెటరీ<br>ఆఫీసు వారు నిర్ణయించిన లైసెన్స్ రుసుముపై 50% తగ్గింపు | |
| కర్రీ పాయింట్స్ | రూ.500/- |
| బ్యూటీ పార్లర్ | రూ.300/-లుగా |

**4/284** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**5/285** – సంప్రదింపుల అనంతరం పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**6/286** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ మరియు శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> :

''PPP ద్వారా బృంధావన కాలనీలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక అపార్టుమెంట్లు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని వ్యతిరేకిస్తూ, సదరు అపార్టుమెంట్లను బ్యాంకుల ద్వారా ఋణ సహాయాన్ని పొంది మన నగరపాలక సంస్థ అధికారుల ద్వారా నిర్మాణము చేయుటకుగాను నిర్ణయము చేయవలసినదిగా తీర్మానించుచున్నాము.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **50** మంది సభ్యులకుగాను **25** మంది అనుకూలముగా ఓటు చేసినారు మరియు సెక్షన్-88(q) ప్రకారము ప్రిసైడింగ్ అధారిటీ వారిచే సవరణ తీర్మానము ఆమోదించబడినదని ప్రకటించినారు.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు సభను మెజారిటీ సభ్యుల ఆమోదముతో ది.07-10-06 శనివారము ఉదయం గం.10.30ని॥ల కు వాయిదా వేసినట్లుగా ప్రకటించినారు.

★★★

<u>ది.06-10-2006 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము</u>
<u>వాయిదా అనంతరము, ది.07-10-2006 శనివారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన</u>
<u>విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్</u>

...

<u>ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ ది.07-10-06న జరిగిన సమావేశమునకు హాజరైనారు</u> :

<u>సర్వశ్రీ</u> : వెంకట సత్యనారాయణ, అన్నే ప్రసన్న, కోనేరు రమాదేవి, సామంతపూడి నరసరాజు మరియు బి.హెచ్.యస్.వి.జానారెడ్డి;

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u>: ఎల్.రాజగోపాల్, ఎం.పి., షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ., వి.రాధాకృష్ణ, ఎం.ఎల్.ఏ., డి.రాజశేఖర్ (నెహ్రూ), ఎం.ఎల్.ఏ., గార్లు;

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u> : చలపాటి లలితా దేవి మరియు మునీర్ అహ్మద్ గార్లు మినహా మిగిలిన సభ్యులందరూ సభకు హాజరైనారు.

★★★

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

**7/287** - వాయిదా వేయడమైనది.
**8/288** - వాయిదా వేయడమైనది.

**9/289** - ప్రతిపాదన ఆమోదించడమైనది.
పై అంశముపై సి.పి.ఐ.(యం.) సభ్యులు తమ నిరసనను తెలియజేయుచూ సభ నుండి వాకౌట్ చేసినారు.

**10/290**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
పై అంశముపై సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేయుచూ సభ నుండి వాకౌట్ చేసినారు.
పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ ఎరుబోతు రమణా రావు, 52వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.
<u>సవరణ తీర్మానము</u> :
''ప్రతిపాదనను తిరస్కరించడమైనది''
పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, 15 మంది సభ్యులు అనుకూలముగా, 29 మంది సభ్యులు ప్రతికూలముగా ఓటు చేసినారు.
కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

<u>సభ విరామానంతరము సభకు</u>
<u>డిప్యూటీ మేయరు శ్రీ సిహెచ్.కృష్ణ కుమర్ గారు అధ్యక్షత వహించిరి.</u>

**11/291**- ఆఫీసు సూచన ఆమోదించుచూ గోరాపార్కు బదులుగా చిట్టూరి విశ్వేశ్వరయ్య పార్కులో ఎ.పి.ఎస్. పవర్ డిస్ట్రిబ్యూషన్ వారికి ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది.

**12/292** - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**13/293** - త్వరితగతిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరుచూ, ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**14/294** - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**15/295** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**16/296** – సత్వరమే తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ, ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**17/297** – మహిళా అభ్యుదయ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**18/298** – యుద్ధ ప్రాతిపదికన దోమల నివారణ కొరకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

**19/299** – ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**20/300** – ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**21/301** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**22/302** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**23/303** – వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆఫీసు వారిని కోరుచూ తీర్మానించడమైనది.

**24/304** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**25/305** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**26/306** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**27/307** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**28/308** – ఆఫీసు వార్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**29/309** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ॥ డిప్యూటీ మేయరు గారు సభను మెజారిటీ సభ్యుల ఆమోదముతో
ది.**09-10-06** సోమవారము మధ్యాహ్నం గం.**2.30** ని॥ల కు వాయిదా వేసినట్లుగా ప్రకటించినారు.

★★★

ది.**07-10-2006** శనివారము ఉదయము గం.**10.30** ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, ది.**09-10-2006** సోమవారము మధ్యాహ్నము గం.**2.30** ని॥లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

...

ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ ది.**09-10-06**న జరిగిన సమావేశమునకు హాజరైనారు :

సర్వశ్రీ : అన్నే ప్రసన్న, కోనేరు రమాదేవి, దోనేపూడి కాశీనాథ్, కోళ్ళ సుధారాణి, సామంతపూడి నరసరాజు, శిష్ట్లా రామలింగ మూర్తి;

ఎక్స్-అఫిషియో సభ్యులు : ఎల్.రాజగోపాల్, ఎం.పి., వి.రాధాకృష్ణ, ఎం.ఎల్.ఏ., డి.రాజశేఖర్ (నెహ్రూ), ఎం.ఎల్.ఏ., గార్లు;

కో-ఆప్టెడ్ సభ్యులు : సంపర రామమోహన రావు మరియు చలపాటి లలితా దేవి గార్లు మినహా మిగిలిన సభ్యులందరూ సభకు హాజరైనారు.

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించినారు.

**30/310** – ప్రతిపాదన తిరస్కరించడమైనది.

పై అంశముపై శ్రీ సిహెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారు సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ మరియు శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

సవరణ తీర్మానము :

''ప్రతిపాదన ఆమోదించడమైనది''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, **24** మంది సభ్యులు అనుకూలముగా, **26** మంది సభ్యులు ప్రతికూలముగా ఓటు చేసినారు.

కావున పై సవరణ తీర్మానము వీగిపోయినదనియూ, ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

**31/311** – ది.**6-10-06**న **3**వ అంశముగా చర్చించడమైనది.
**32/312** – ది.**6-10-06**న **3**వ అంశముగా చర్చించడమైనది.
**33/313** – ది.**6-10-06**న **3**వ అంశముగా చర్చించడమైనది.

**34/314** మరియు **64/344** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**35/315** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**36/316** – నగరపాలక సంస్థకు చెందిన అన్ని స్కూళ్లలో ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**37/317** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**38/318** – ది.**6-10-06**న **3**వ అంశముగా చర్చించడమైనది.

**39/319** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**40/320** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**41/321** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**42/322** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**43/323** – ది.**6-10-06**న **3**వ అంశముగా చర్చించడమైనది.

**44/324** – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**45/325** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**46/326** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**47/327** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**48/328** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**49/329** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**50/330** మరియు **66/346** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

పై అంశమునందు టి.డి.పి. సభ్యులు మరియు సి.పి.ఐ.(యం) సభ్యులు తమ నిరసనను వ్యక్తం చేయుచూ సభ నుండి వాకౌట్ చేసినారు.

**51/331** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**52/332** – లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**53/333** – పార్కును అభివృద్ధిపరచుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

**54/334** – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**55/335** – ఎం.పి. గారి నిధుల నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**56/336** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**57/337** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**58/338** – సత్వరమే తగు చర్యలు తీసుకోవలసినదిగా కమిషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

**59/339** – అవసరమైన చోట నూతనంగా భూగర్భ డ్రైనేజి పైపు లైనులు వేయవలసినదిగా తీర్మానించడమైనది.

**60/340** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**61/341** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**62/342** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**63/343** – **30-1-2006**న జరిగిన కౌన్సిల్ సమావేశములో **98/849**వ అంశము నందు గా॥ కార్పొరేటర్ గారి సూచన మేరకు క్రైస్తవుల బరియల్ గ్రౌండ్‌నకు స్థలం కేటాయింపునకు ఆమోదం తెలుపడమైనందున ఈ అంశము నందు ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

**64/344 & 34/314** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**65/345** – నగరంలో అవసరమైన ప్రాంతములలో మరుగు దొడ్లు నిర్మాణమునకు I.L.C.S. పథకము ద్వారా చేపట్టుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**66/346** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**67/347** – ఆఫీసు వార్ని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**68/348** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**69/349** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**70/350** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**71/351** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**72/352** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారు రాత్రి గం.**8.45** ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.